ఈనాడు
ఆదిలాబాద్
మంగళవారం 30 ఆగస్టు 2016 16 పేజీలు

# మూఢనమ్మకాలు వీడి వైద్యం పొందాలి



బొమ్మల ప్రదర్శన ద్వారా అవగాహన

**ఇంద్రవెల్లి, న్యూస్‌టుడే:** ఏజెన్సీలోని గిరిజనులు వ్యాధుల బారిన పడినప్పుడు మూఢనమ్మకాలతో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, వ్యాధులు సోకిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకోవాలని స్ఫూర్తి ఎడ్యుకేషన్, క్రాఫ్ట్స్ సొసైటీ డైరెక్టర్ పద్మిని రంగరాజన్ సూచించారు. సోమవారం సొసైటీ తరపున గట్టేపల్లి, నర్సాపూర్ (బి), ఇంద్రవెల్లి, కేస్లాగూడ, కేస్లాపూర్ గ్రామాల్లో బొమ్మల ప్రదర్శన ద్వారా ఆరోగ్యం తీసుకునే జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులకు బొమ్మల ప్రదర్శన, వారి వారి భాషల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో ఐటీడీఏ పీఓ ఆర్వీ కర్ణన్ ఆదేశాల మేరకు గోండి, లంబాడా, కొలాం భాషలో 'మావా జీవా.. మావా ఆస్తి' అనే పేరిట గోండి ఉపాధ్యాయుడు హెచ్‌కే హూనేష్, గోండి లిపి అధ్యయన విద్యార్థి సోయం భీంరావు ఆధ్వర్యంలో ప్రత్యేక రచనలతో స్థానిక భాషలో నాటికలను బొమ్మల ప్రదర్శనతో గిరిజనులకు అర్థం అయ్యే రీతిలో ప్రదర్శిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏటీడబ్ల్యూఓలు ఆత్రం భాస్కర్, సత్యవతి, ప్రధానోపాధ్యాయులు కాత్లె గంగారాం, విజయలక్ష్మి, ఆయా గ్రామాల పటేళ్లు, విద్యార్థినులు, ప్రజలు పాల్గొన్నారు.